

బీఆర్ఎస్‌లో చేరిన సునార్ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గుర్తూరు గ్రామ సర్పంచ్ సుజాత రవికుమార్

## మంత్రి ఎర్రబెల్లికి సునార్ స్వర్ణకారుల మద్దతు

తొర్రూరు, అక్టోబర్ 13: మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. వీరితోపాటు మండలంలోని గుర్తూరు గ్రామ కాంగ్రెస్ ఉపసర్పంచ్ ఆవుల సుజాతారవికుమార్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈదునూరి మధు, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దారం ప్రసాద్ శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా, మంత్రి ఎర్రబెల్లి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, సర్పంచ్ మో త్కూరి రవీంద్రాచారి, నాయకుడు మణిరాజ్ పాల్గొన్నారు.

# క్రీడలకు రాష్ట్ర సర్కారు ప్రోత్సాహం

**ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి**

తొర్రూరు, అక్టోబర్ 13 : క్రీడలకు రాష్ట్ర సర్కారు పెద్ద పీట వేస్తున్నదని, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల బాలికల రగ్బీ పోటీలు శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, యతిరాజారావు స్మారక పార్కులో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా ప్రతి పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో క్రీడా ప్రాంగణాలు నిర్మించినట్లు చెప్పారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులు ఆయా క్రీడల్లో రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికి కూడా దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీల్లో 600 మంది క్రీడాకారులు, 30 మంది టెక్నికల్ ఆఫీసర్లు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్‌అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనస్‌ఖాన్, బీస్మన్న, రమేశ్, శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, సునీల్, రేమో శ్రీనివాస్, మాధవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తొర్రూరులోని యతిరాజారావు స్మారక పార్క్‌లో రగ్బీ ఆడుతున్న బాలికలు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- పేదింటి బిడ్డను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

ములుగురూరల్/గోవిందరావుపేట, అక్టోబ ర్13: ప్రజలు తనను ఇంటి ఆడబిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని విధాలా అభివృద్ధి చేస్తా నని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎ మ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గట్టమ్మ తల్లి ఆశీస్సులు పొంది శుక్రవా రం ఆమె తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించా రు. రాష్ట్ర రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి, బీఆ ర్ఎస్ నాయకులతో కలిసి ప్రేమ్‌నగర్, ములుగు, గోవిందరావుపేట, చల్వా యిలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రభుత్వానికి, ప్రజల కు మధ్య వారధిగా చేస్తూ ప్రజా సమస్యలను పరి ష్కరించడంలో ముందుంటానన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఒక పార్టీ, ఎమ్మెల్యేగా మరో పార్టీ అభ్యర్థి ఉండడం వల్ల గత ఐదేళ్లుగా ప్రజా సమస్యలు పరిష్కరించబడలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఒక టికి రెండు సార్లు ఆలోచన చేసి బీఆర్ ఎస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉన్న తనను ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తనకు ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతు తెలిపినట్లే నని నాగజ్యోతి ఓటర్ల కు వివరించారు. చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షు డు నాగు పూర్ణచందర్ ఆధ్వర్యంలో పలు పార్టీల కు చెందిన యువకులు, మ హి ళలు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



చల్వాయిలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న నాగజ్యోతి

### ప్రజలతో మమేకమై..

ఎన్నికల ప్రచారంలో భాగంగా బడే నాగజ్యోతి గడప గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమైం ది. తల్లిదండ్రులు లేని తనకు ప్రజలే కుటుంబ సభ్యులని, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపి స్తే ప్రతి ఇంటిలో వెలుగులు నింపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగజ్యోతికి ఘన స్వాగతం పలికారు. బొట్టు పెట్టి స్వాగ తించి చీరె, సారెను అందించి ఎన్నికల ఖర్చుల కోసం కొంత నగదును సైతం అందించారు. మ హిళలు బతుకమ్మలతో మంగళహారతులు పట్టా రు. వారితో కలిసి నాగజ్యోతి బతుకమ్మ ఆడారు. మసీదు వద్ద ముస్లింలను ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరు నెలల్లో షాదీఖాన తో పాటు ప్రహరీ నిర్మిస్తానని నాగజ్యో తి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్‌రా వు, గోవిందరావుపేట మండల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, మండల పార్టీ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, గోవింద రావు పేట జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, నూనవత్ మహేశ్‌నాయక్, మాచర్ల ప్రభాకర్, అజ్మీరా ధరమ్‌సింగ్, మాజీ ఎంపీపీలు వినయ్‌కుమార్, డోలి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో బీఆర్ఎస్ సుస్థిరం

- ప్రతి ఇంటికీ అందుతున్న సంక్షేమం..
- తొమ్మిదేళ్లలో ఊహించని అభివృద్ధి
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి, అక్టోబర్ 13 : పేదల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ చెరగని స్థానం ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. కార్యకర్తలతో సమావేశమయ్యారు. గుండ్రాతిమడుగు పెద్దతండాలో మంత్రి సోదరుడు గుగులోత్ కిషన్‌నాయక్, అయ్యగారిపల్లి గ్రామంలో మాధవపెద్ది మాధవరెడ్డి, సుఖేందర్‌రెడ్డి, కాంపల్లి గ్రామంలో కొప్పుల వెంకట్‌రెడ్డి, తోట ప్రభాకర్, ఉప్పరిగూడెం గ్రామంలో నూకల రంజిత్‌రెడ్డి, తాళ్ల సంకీసలో భిక్షమయ్య, కురవిలో బాదె నాగయ్య, మాజీ జడ్పీటీసీ కొణతం కవిత, నల్లెల్ల మాజీ సర్పంచ్ గుండెబోయిన సూరయ్యను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికలకు సమయం ఆసన్నమైందని, కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా హ్యాట్రిక్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే సమష్టి కుటుంబమని.. పొరపొచ్చాలను పట్టించుకోవద్దన్నారు. సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. సోషల్‌మీడియా నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏడు దశాబ్దాల్లో జరగని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని, ఆ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ప్రతి గడపకూ సంక్షేమం.. ప్రతి గ్రామం అభివృద్ధికి కేరాఫ్‌గా మారిందన్నారు. భవిష్యత్‌లో చేపట్టనున్న పనుల గురించి ప్రతి ఇంటికీ వివరించాలన్నారు. పేదోళ్ల పార్టీని దెబ్బకొట్టేందుకు ఢిల్లీ పెద్దలు కదలి వస్తున్నారని, లేనిపోని హామీలతో ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అండగా ఉండే పార్టీని ఆదరించాలన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పలువురి నాయకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేశ్, సొసైటీ చైర్మన్లు గార్లపాటి వెంకట్‌రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, ఆలయ మాజీ చైర్మన్ రాజూనాయక్, యూత్ మండల అధ్యక్షుడు రమేశ్, వినోద్, మల్లికార్జున్, రఘు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## నూతన ఎస్పీగా సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్

**బాధ్యతల స్వీకరణ**

మహబూబాబాద్, అక్టోబర్ 13 : మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ ఎస్పీగా పని చేసిన గుండేటి చంద్రమోహన్ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. ఈయన స్థానంలో గతంలో ములుగు, భూపాలపల్లి ఎస్పీగా పనిచేసి, రాష్ట్ర ఆర్టీసీ విజిలెన్స్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్‌ను ఎస్పీగా నియమించారు. కాగా, శుక్రవారం ఆయన జిల్లా పోలీస్ కా ర్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్



ఇల్లందులో ప్రజాఆశీర్వాద సభ సమీక్షలో పాల్గొన్న మంత్రి సత్యవతి, ఎంపీ వద్దిరాజు, ఎంపీ కవిత, ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్

## సీఎం ఆశీర్వాద సభ నిర్వహణపై సమీక్ష

బయ్యారం, అక్టోబర్ 13 : నవంబర్ ఒకటిన ఇల్లందులో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణపై నియోజకవర్గ ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జరగనున్న ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరావు ప్రసంగించనున్న నేపథ్యంలో భారీ జన సమీకరణ కోసం దిశగా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియానాయక్, మహబుబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ బిందు సమీక్ష నిర్వహించారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.